# ప్రభాత సూర్యుడు

తెలుగు దినపత్రిక

RANGAREDDY, EDITION : 01, VOLUME :110 EDITOR:CHERUKU UPENDAR, DATE : FRIDAY 25 AUGUST 2023 PAGES:4, RATE: Rs.5/-

రంగారెడ్డి సంపుటి : 01 సంచిక : 110 ఎడిటర్ : చెరుకు ఉపేందర్ తేదీ : శుక్రవారం 25 ఆగస్టు 2023 పేజీలు : 4 వెల : 5/-


## ఇక ప్రాంతీయ భాష మస్ట్

న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు


నూతన జాతీయ విద్యా విధానాని (ఎన్ఈపీ)కి అనుగుణంగా కేంద్రం విద్యా వ్యవస్థలో పలు మార్పులు చేపడుతోంది. ఏడాదిలో బోర్డు పరీక్షలను రెండు సార్లు నిర్వహించాలని నేషనల్ కరికులమ్ ఫ్రేమ్‌వర్క్‌ను కేంద్ర విద్యా శాఖ




మిగతా 2లో...

చంద్రుడిపై దిగిన వెంటనే

## పని మొదలుపెట్టిన ప్రజ్ఞాన్ రోవర్



శ్రీహరికోట- ప్రభాత సూర్యుడు

చంద్రయాన్ – 3 మిషన్ ఘన విజయం సాధించడంతో అంతరిక్ష ప్రయోగాల్లో భారత్ చరిత్ర సృష్టించింది. బుధవారం రోజు సాయంత్రం 6.04 గంటలకు చందమామపై సాఫ్ట్ ల్యాండింగ్ అయిన విషయం అందరికీ తెలిసిందే. విక్రమ్ ల్యాండ్ అయిన నాలుగు గంటల తర్వాత అంటే రాత్రి 10.04 గంటలకు రోవర్ బయటకు వచ్చింది. ల్యాండర్ లో పంపించిన రోవర్ పేరు ప్రజ్ఞాన్. ప్రస్తుతం జాబిల్లిపై అడుగు

మిగతా 2లో...

## అత్యధిక జీవ వైవిధ్యనీ నగరంగా.. హైదరాబాద్



- తెలంగాణకు హరితహారంతో ఎటు చూసినా పచ్చదనం - అడుగడుగునా ఆహ్లాదం
- సీఎం కెసిఆర్ చే మంచిరేవుల టెక్ ఫారెస్ట్ పార్కులో ఈ నెల 26 న 1.25 కోట మొక్కలు నాటే కార్యక్రమం ప్రారంభం
- 2015 నుండి రాష్ట్రవ్యాప్తంగా నాటిన మొక్కలు 288 కోట్ల 48 లక్షలు



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

అస్తిత్వం కొరకు ఆరాటపడిన తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు నాయకత్వంలో పునర్నిర్మాణం దిశగా అభివృద్ధి సంక్షేమ రంగాలలో దేశానికే ఆదర్శంగా నిలిచింది. నేడు ప్రపంచ వ్యాప్తంగా పర్యావరణానికి ప్రాధాన్యత పెరిగింది. భవిష్యత్ తరాలకు ఆహ్లాదకరమైన చల్లని వాతావరణాన్ని, స్వచ్ఛమైన గాలి అందించుటకు , జీవ వైవిధ్యత ను కాపాడుటకు 2015 లోనే తెలంగాణకు హరితహారం అనే కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యత అంశంగా పరిగణించి తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్నది. ప్రజల భాగస్వామ్యంతో చేపట్టిన హరితహారంతో పచ్చని చెట్లతో అడుగడుగునా ఆహ్లాదం పంచుతున్న ప్రాంతాలుగా తెలంగాణ పల్లెలు, పట్టణాలు ఆవిర్భవించాయి. తెలంగాణకు హరితాహారం కింద 2015 నుంచి ఇప్పటదాకా

మిగతా 2 లో...

త్వరలోనే

## డీఎస్సీ నోటిఫికేషన్ జారీ

మంత్రి సబితా ఇంద్రారెడ్డి



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

పాఠశాల విద్యకు సంబంధించి టీచర్ పోస్టుల భర్తీకి త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి వెల్లడించారు. 6,500 పోస్టుల భర్తీకి డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఆమె

మిగతా 2లో...

టార్గెట్ సూర్య...

## ఇస్రో నయా ప్లాన్‌స్పేస్‌పై భారీ ఆశలు

బెంగళూరు- ప్రభాత సూర్యుడు



చంద్రయాన్ 3 సక్సెస్‌తో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ మరో ప్రయోగానికి సిద్ధమవుతోంది. సౌర వ్యవస్థకు మూలమైన సూర్యుడిని పరిశోధించడానికి సన్నద్ధమవుతోంది. ప్రస్తుతం శ్రీహరికోట రాకెట్ పోర్ట్‌లో ఆదిత్య–ఎల్1 అంతరిక్ష నౌక తుది మెరుగులు దిద్దుకుంటోంది. పోలార్ శాటిలైట్ లాంచ్ వెహికల్ (పీఎస్ఎల్‌వీ) రాకెట్‌లో కరోనాగ్రఫీ ఉపగ్రహంగా ఆదిత్య–ఎల్1ని రోదసిలోకి పంపేందుకు ఇస్రో సిద్ధంగా ఉంది. ఈ ప్రయోగం ఆగస్టు చివరి భాగంలో లేదా సెప్టెంబర్ ప్రారంభంలో జరగనుంది. సూర్యుడు, భూమి మధ్య మొదటి లాగ్రాంజ్ పాయింట్ ఒ1 చుట్టూ ఉన్న హాలో కక్ష్యలో ఆదిత్య–ఒ1 వ్యోమనౌకను ఉంచడమే ఈ మిషన్ ప్రాథమిక లక్ష్యం. గ్రహణాలు ఏర్పడినప్పుడు కూడా ఈ కక్ష్యలో ఆదిత్య నిరంతరాయంగా తిరుగుతూ ఉపగ్రహం సూర్యుడిని నిరంతరం గమనిస్తూ ఉంటుంది. సూర్యుడిని దేవుడిగా భావిస్తూ సూర్యుడిపై ప్రయోగాలకు గుర్తుగా ఆదిత్య–ఒ1 అని

మిగతా 2లో...

మైనంపల్లిపై వేటుకు...

## మీన మేషాలు..?




హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

భారత రాష్ట్ర సమితిలో ఇప్పుడు హాట్ టాపిక్ అంతా మైనంపల్లి హన్మంతరావుదే. ఆయన ఉద్దేశ పూర్వకంగానే టార్గెట్ చేసినట్లుగా హరీష్ రావుపై కామెంట్లు చేస్తున్నారని.. దీని వెనుక బీఆర్ఎస్ అంతర్గత రాజకీయాల కోణం ఉందన్న చర్చలు జరుగుతున్నాయి. తిరుమలలో అలాంటి వ్యాఖ్యలు చేసిన తర్వాత కూడా మైనంపల్లికి టిక్కెట్ ప్రకటించారు. ఇప్పటికీ ఆయనపై చర్యలు తీసుకోలేదు. ఏ

మిగతా 2లో...

ఆశావహులతో

## గాంధీభవన్ కిటకిట



హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు

కేసీఆర్ ఇచ్చిన ఊపుతో తెలంగాణా కాంగ్రెస్ కూడా అలర్ట్ అయింది. నిజానికి అభ్యర్థుల ఎంపికపై కసరత్తు గాంధీభవన్‌లో ఆల్రెడీ మొదలైపోయింది. సీనియర్లు –జూనియర్లు అనే తేడా లేకుండా అందరికీ కలిపి యూనిఫామ్‌గా ఒకటే పద్ధతి అమల్లోపెట్టేసింది టీ–కాంగ్రెస్ పార్టీ. కానీ.. తొందరపడి ఆగం కావొద్దంటోంది.. స్లో అండ్ స్టడీగా దూసుకెళ్దామంటోంది. అసలే అంతర్గత ప్రజాస్వామ్యం ఎక్కువున్న కాంగ్రెస్‌లో టిక్కెట్ల పంపకం అనేది అతి పెద్ద ఛాలెంజ్‌గా కొనసాగుతోంది. రోజు రోజకు టికెట్ కోసం దరఖాస్తులు పెట్టుకుంటున్నవారి సంఖ్య భారీగా పెరిగింది.తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికల హీట్ కొనసాగుతోంది. ఎన్నికలకు మూడు నెలలు ముందే

మిగతా 3లో...

## యాక్టివ్ మోడ్ లోకి కాంగ్రెస్, బీజేపీ


హైదరాబాద్ - ప్రభాత సూర్యుడు




బీఆర్ఎస్ అసంతృప్త నేతలకు గాలం వేస్తున్న కాంగ్రెస్.. డిసెంబర్ తర్వాత హస్తానిదే అధికారమని వారికి ఆశ చూపుతున్నది. అయితే చాలా మంది నేతలు పార్టీ లో చేరేందుకు ఆసక్తి చూపిస్తున్నా.. టికెట్లపై గ్యారంటీ ఇవ్వకపోవడంతో డైలమాలో ఉన్నట్లు తెలిసింది. టికెట్లపై స్పష్టమైన హామీ లభిస్తే, చాలా మంది నేతలు కండువా కప్పుకునేందుకు క్యూ కడతారని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. బీఆర్ఎస్ ఫస్ట్ లిస్ట్ రిలీజ్ చేసిన తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిణామాలు ఒక్కసారిగా మారిపోయాయి. పలువురు సిట్టింగులతో పాటు ఆశావహులకు అధికార పార్టీ మొండిచేయి చూపడంతో పలువురు నేతలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఇలాంటి వారిని కాంగ్రెస్, బీజేపీ పార్టీలు టార్గెట్ చేశాయి. ప్రజల్లో ప్రభావం చూపగలిగే లీడర్లను తమ వైపు తిప్పుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. టీ కాంగ్రెస్ చేరికల కమిటీ చైర్మన్ గా ఉన్న మాజీ మంత్రి జానారెడ్డి వయసు రిత్యా అంతగా యాక్టివ్ గా ఉండడం లేదు. కానీ కేసీఆర్ ను ఓడించాలని కసితో ఉన్న మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి, మాజీ ఎంపీలు పొన్నం,

మిగతా 3లో...

## 28న ఎన్టీఆర్ పోస్టల్ స్టాంప్ ఆవిష్కరణ




న్యూఢిల్లీ - ప్రభాత సూర్యుడు

విశ్వవిఖ్యాత నట సార్వభౌమ నందమూరి తారక రామారావు కుటుంబ సభ్యులు ఢిల్లీకి వెళ్లనున్నారు. ఆగస్ట్ 28వ తేదీన ఢిల్లీలోని రాష్ట్రపతి భవన్‌లో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా ఎన్టీఆర్ వంద రూపాయిల నాణాన్ని విడుదల చేయనున్నారు. ఈ కార్యక్రమానికి ఎన్టీఆర్ కుటుంబ సభ్యులందరు హాజరు కానున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి .

మిగతా 3లో...

# చంద్రుడిపై దిగిన వెంటనే పని మొదలుపెట్టిన ప్రజ్ఞాన్ రోవర్

(మొదటిపేజీ తరువాయి)

పెట్టిన ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడిపై తన అధ్యయనం మొదలు పెట్టింది. ఇప్పటికే ల్యాండర్ క్షేమంగా దిగడంతో భారత దేశ ప్రజలంతా ఘనంగా సంబురాలు చేసుకున్నారు. ఈక్రమంలోనే ఇస్రో అధికారులు తమ అధికారిక ట్విట్టర్ నుంచి ఓ ట్వీట్ చేసింది. చంద్రయాన్ – 3 రోవర్ చంద్రుడి కోసం భారతదేశంలో తయారు అయిందని చెప్పింది. అలాగే ల్యాండర్ నుంచి రోవర్ సజావుగా బయటకు వచ్చిందని వెల్లడించింది. మిషన్ కు సంబంధించిన మరిన్ని అప్ డేట్లను త్వరలోనే షేర్ చేస్తామని పేర్కొంది. మైక్రోవేవ్ సైజులో ఉన్న ప్రజ్ఞాన్ రోవర్ చంద్రుడి ఉపరితలంపై 500 మీటర్లు అంటే 1640 అడుగుల వరకు ప్రయాణించేలా రూపొందించారు. దీని బరువు 26 కిలోలు. రోవర్ లో కెమరా, స్పెక్ట్రో మీటర్, మాగ్నెటో మీటర్ తో సహా అనేక రకాల పరికరాలతో అమర్చారు. ఇది చంద్రుడిపై వాతావరణం, భూగర్భం శాస్త్రం, ఖనిజ శాస్త్రం, చరిత్ర, స్థితిగతుల గురించి అధ్యయనం చేయడానికి ప్రయోగాలు చేస్తోంది. చంద్రుడి ఉపరితలంపై అడుగు పెట్టిన వెంటనే ల్యాండర్ విక్రమ్ కూడా వెంటనే పని మొదలు పెట్టేసింది. ఇప్పటికే అక్కడి నుంచి నాలుగు ఫొటోలను షేర్ చేసింది. ఈ ఫొటోలను ఇస్రో సోషల్ మీడియాలో షేర్ చేసుకుంది. బెంగళూరు కేంద్రానికి, చంద్రయాన్ 3 ల్యాండర్ కు కనెక్షన్ కుదిరింది. హారిజాంటర్ వెలాసిటీ కెమెరా తీసిన చిత్రాలు ఇవి అని ఇస్రో పేర్కొంది. ల్యాండింగ్ ఇమేజర్ కెమెరా నుంచి చంద్రుడిపై విక్రమ్ సాఫ్ట్ ల్యాండ్ అయిన తరువాత తీసిన ఫొటోను ఇస్రో షేర్ చేసింది. ఇది చంద్రయాన్–3 ల్యాండింగ్ సైట్‌లో ల్యాండర్ తీసిన ఫొటో. ఈ ఫొటో గమనిస్తే మీకు ల్యాండర్ ఒక కాలు నీడ కనిపిస్తుంది అని ట్వీట్లో పేర్కొన్నారు.

చంద్రుని ఉపరితలంపై చదునైన ప్రాంతాన్ని చంద్రయాన్–3 ఎంచుకుందని శాస్త్రవేత్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. చంద్రయాన్ 3 ప్రయోగంతో ఇస్రో చరిత్ర తిరగరాసింది. చంద్రుడి దక్షిణ ధృవంపై అడుగుపెట్టిన తొలి దేశంగా భారత్ నిలవడపై ఇస్రో శాస్త్రవేత్తలను కృషిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ప్రధాని నరేంద్ర మోదీ కొనియాడారు. సినీ, రాజకీయ, వ్యాపార ఇతర రంగాల ప్రముఖులతో పాటు ప్రపంచ వ్యాప్తంగా భారత్ సాధించిన విజయంపై అభినందనల వెల్లువ కొనసాగుతోంది. చంద్రయాన్ 3 సూపర్ సక్సెస్ దేశ చరిత్రలో కీలకమైన మైలురాయిగా పేర్కొన్నారు ప్రధాని మోదీ. ఇలాంటి క్షణాల్ని చూసినందుకు, ఆస్వాదిస్తున్నందుకు తన జీవితం ధన్యమైందన్నారు. ప్రధాని మోదీ దక్షిణాఫ్రికాలోని జొహెన్నెస్‌బర్గ్ లో ఉన్నారు. బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశాలలో పాల్గొనేందుకు దక్షిణాఫ్రికా వెళ్లిన ఆయన అక్కడి నుంచే వర్చువల్‌గా చంద్రయాన్ – 3 ల్యాండింగ్ ప్రక్రియను వీక్షించారు. ల్యాండర్ విక్రమ్ మాడ్యుల్ విజయవంతగా జాబిల్లి ఉపరితలంపై దిగగానే సంబరాలు మొదలయ్యాయి. వెంటనే ఇస్రో శాస్త్రవేత్తలను అంతర్జాతీయ వేదికగా ప్రధాని మోదీ అభినందించారు. భవిష్యత్తులో భారత్ మరిన్ని విజయాలు సాధిస్తుందని, ఈ ఘనతకు సాధించిన ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు.

# త్వరలోనే డీఎస్సీ నోటిఫికేషన్ జారీ

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. పాఠశాల విద్యలో 5,089 పోస్టులు, ప్రత్యేక విద్యార్థుల పాఠశాలల్లో 1523 పోస్టుల భర్తీ చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈసారి టీఎస్‌పీఎస్సీ ద్వారా కాకుండా డీఎస్సీ ద్వారానే పోస్టుల భర్తీ చేస్తామని చెప్పారు. దీనికి సంబంధించి రెండ్రోజుల్లోనే నోటిఫికేషన్, విధివిధానాలను విడుదల చేస్తామని స్పష్టం చేశారు. రెండ్రోజుల్లోనే జిల్లా కలెక్టర్లు డీఎస్సీ నోటిఫికేషన్ జారీ చేస్తారన్నారు. ఈ మేరకు మంత్రి సబితా ఇంద్రారెడ్డి మీడియాతో మాట్లాడారు. విద్యారంగంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి పెట్టారని మంత్రి సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. కార్పొరేట్ స్థాయిలో ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దుతున్నారని పేర్కొన్నారు. ఈ ఏడాది విద్యారంగానికి రూ. 29,613 కోట్లు కేటాయించారని పేర్కొన్నారు. గురుకులాల్లో మనందరం గర్వపడేలా సత్ఫలితాలు వస్తున్నాయని అన్నారు. కొన్ని గురుకులాలను డిగ్రీ కాలేజీ స్థాయికి అప్‌గ్రేడ్ చేశామని తెలిపారు. గురుకులాల్లో 11,714 పోస్టుల భర్తీ ప్రక్రియ చేపట్టామని మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. ఇప్పటికే 5,310 టీచర్ పోస్టులు భర్తీ చేశామని తెలిపారు. కాంట్రాక్టు ఉద్యోగులను ఇప్పటికే క్రమబద్ధీకరించామని చెప్పారు. అన్ని స్థాయిల విద్యాసంస్థల్లో మరిన్ని పోస్టులను భర్తీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఇంటర్, డిగ్రీ స్థాయిల్లో 3,140 పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతుందని పేర్కొన్నారు. మిగిలిన ఖాళీల భర్తీకి చర్యలు చేపట్టామన్నారు.

# అత్యధిక జీవవైవిధ్యనీ నగరంగా హైదరాబాద్

(మొదటిపేజీ తరువాయి)

రూ. 11,095 కోట్ల వ్యయంతో రాష్ట్ర వ్యాప్తంగా 288 కోట్ల 48 లక్షలు మొక్కలు నాటారు. పర్యావరణ పరిరక్షణకు ప్రపంచంలో చేపట్టిన పెద్ద మానవ ప్రయత్నాల్లో 3 వదిగా హారితహారం గుర్తింపు పొందింది. హరితహారం కార్యక్రమాన్ని పటిష్టంగా అమలు చేయుటకు ప్రజలను ప్రజా ప్రతినిధులను భాగస్వాములను చేస్తున్నది. ఆయా ప్రాంతాలు, నేలల స్వభావానికి అనువైన, ప్రజలు కోరుకునే రకాల మొక్కలను సరఫరా చేయుటకు రాష్ట్రవ్యాప్తంగా 14,864 నర్సరీలను ఏర్పాటు చేశారు. నర్సరీల్లో ఈ సంవత్సరం 30.29 కోట్ల మొక్కలు పెంచారు. ఈ సీజన్లో 19.29 కోట్ల మొక్కలు నాటనున్నారు. అందులో భాగంగా ఈ నెల 26 న మంచిరేవుల టెక్ ఫారెస్ట్ పార్కు లో చేపట్టే 1 కోటి 25 లక్షలు మొక్కలు నాటే కార్యక్రమనీ లో రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు ముఖ్య అతిథిగా పాల్గొననున్నారు. తెలంగాణకు హారితాహారం తో 2015 నుంచి ఇప్పటిదాకా దాదాపు 8 % గ్రీన్ కవర్ పెరిగింది. అటవీ పునరుద్ధరణ ప్రక్రియ సత్ఫలితాలు నిస్తున్నది. అందులో భాగంగా 2.03 లక్షల ఎకరాల లో బ్లాక్ ప్లాంటేషన్ కింద మొక్కలు నాటారు. 13.44 లక్షల ఎకరాల లోని క్షీణించిన అటవీ ప్రాంతనీ పునరుద్ధరినీచబడింది. చీడ పీడల నుంచి రక్షించుటకు 55 కోట్ల చెట్లు, మొక్కలకు రూట్ స్టాక్ ట్రీట్మెంట్ చేశారు. అలాగే అడవుల సంరక్షణ చర్యల్లో భాగంగా అటవీ ప్రాంతాల చుట్టూ 10,980 కిలోమీటర్లు పొడవు కందకాలు తవ్వారు. ఫారెస్ట్ ఫైర్ లైన్లు ఏర్పాటు చేశారు.

- రహదారి ఏవెన్యు ప్లాంటేషన్లు :: 1,00,690 కిలోమీటర్లు
- మల్టీ లెవెల్ రహదారి ప్లాంటేషన్లు:: 20,828 కిలోమీటర్లు
- రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటు చేసిన నర్సరీలు:: 14,864
- ఈ ఏడాది నర్సరీల్లో పెంచిన మొక్కలు:: 30.29 కోట్లు.
- ప్రస్తుత సీజన్లో నాటే మొక్కలు లక్ష్యం:: 19.29 కోట్లు
- పల్లె ప్రకృతి వనాలు:: 19,472
  బృహత్ పల్లె ప్రకృతి వనాలు:: 2,077
- 164 హరిత వనాల ద్వారా 1.71 లక్షల ఎకరాల విస్తీర్ణంలో పెంచుతున్న మొక్కలు:: 1.16 కోట్లు
- ఊఓఆం పరిధిలో 1.6 లక్షల ఎకరాల్లో 188 ఫారెస్ట్ బ్లాకుల అభివృద్ధి.
- గౌరవ రాష్ట్ర ముఖ్యమంత్రి కె చంద్రశేఖర్ రావు చే తేదీ 26-08-2023 న మంచిరేవుల టెక్ పార్కులో ఒకే రోజు 1.25 కోట్ల మొక్కలు నాటే కార్యక్రమనీ ప్రారంభం.

## టార్గెట్ సూర్య...

# ఇస్రో నయా ప్లాన్‌స్పేస్‌పై భారీ ఆశలు

(మొదటిపేజీ తరువాయి)

దీనికి పేరు పెట్టారు. ఇది ఖగోళంలో అద్భుతాల గురించి తెలుసుకోవడానికి, అవగాహన పెంచడానికి, అన్వేషణ కోసం ఉపయోగపడుతుంది. ఆదిత్య–ఒ1 మిషన్‌తో పాటు 2024లో చేపట్టనున్న వీనస్ మిషన్‌పై ఇస్రో దృష్టి సారించింది. నక్షత్రాలు, ఆకాశాలు, అంతకు మించి చేరుకోవడం కోసం ఇస్రో చేస్తున్న ప్రయోగాలు చూస్తుంటే భారత్ భవిష్యత్‌లో చరిత్ర సృష్టించనుందని నిపుణులు భావిస్తున్నారు. విజయవంతమైన చంద్రయాన్–3 మిషన్ తర్వాత విజయోత్సవ వేడుకలో ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ తదుపరి ప్రయోగాలపై ధీమా వ్యక్తం చేశారు. చంద్రయాన్–3 మిషన్ విజయం అంగారక గ్రహంపైకి వెళ్లడం, అక్కడ చారిత్రాత్మకంగా ల్యాండింగ్ చేయాలనే ఆశయాలను కూడా ప్రేరేపించిందని సోమనాథ్ ప్రకటించారు. భవిష్యత్తులో వీనస్, అంతకు మించి అన్వేషణలు జరిగే అవకాశం ఉందన్నారు. కఠిన మైన సవాళ్లతో కూడుకున్న చంద్రుడి దక్షిణ ధృవంపై ల్యాండింగ్ అవడం ద్వారా సమస్యాత్మకమైన రెడ్ ప్లానెట్, మార్స్ పైకి వ్యోమగాములను పంపేందుకు దోహదం చేస్తుందన్నారు. ఆదిత్య మిషన్ ద్వారా సూర్యుడిపై ప్రయోగాలు చేసేందుకు ఇస్రో సిద్ధమవుతోందని ఛైర్మన్ సోమనాథ్ తెలిపారు. ఆదిత్య మిషన్ సెప్టెంబర్‌లో ప్రయోగానికి సిద్ధమవుతోంది. గగన్‌యాన్ పనులు కొనసాగుతున్నాయని అన్నారు. సెప్టెంబర్ లేదా అక్టోబర్ చివరి నాటికి ఒక మిషన్ పూర్తి చేస్తామన్నారు. 2025 నాటికి మొదటి మానవ సహిత మిషన్ చేపట్టేందుకు అనేక పరీక్షలు చేపట్టనున్నట్లు చెప్పారు. ఇందుకోసం క్రూ మాడ్యూల్, క్రూ ఎస్కేప్ సామర్థ్యాన్ని పరీక్షించనున్నట్లు చెప్పారు. ఇండియా స్పేస్ ఎకానమీపై దృష్టి చంద్రయాన్–3 విజయంతో ఇండియా స్పేస్ ఎకానమీపై దృష్టి సారించింది. 2025 నాటికికి 13 బిలియన్ డాలర్లు చేరుకుంటుందని అంచనా వేస్తోంది. చంద్రయాన్–3 భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో చంద్రుడిపై మూడో ప్రయోగం. చంద్రుని ఉపరితలంపై సాఫ్ట్ ల్యాండింగ్ సాధించిన నాలుగో దేశంగా అవతరించింది. యునైటెడ్ స్టేట్స్, రష్యా, చైనాలు భారత్ కంటే ముందున్నాయి. ఈ క్రమంలో క్రాష్ ల్యాండింగ్‌లు, ఫెయిల్ అయిన వాటిని లెక్కలోకి తీసుకోరు. చంద్రయాన్–3 ల్యాండ్ తర్వాత, ల్యాండర్ విక్రమ్ నుంచి రోవర్ ప్రజ్ఞాన్ చంద్రుని ఉపరితలంపై తిరుగుతూ పని మొదలు పెట్టింది. డేటాను సేకరించడం స్టార్ట్ చేసింది. ఈ మిషన్ విజయవంతం అవడంతో భారతదేశం అంతరిక్ష రేసులో గొప్ప పురోగతి సాధించినట్లు అయ్యింది. అంతే కాకుండా దేశ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహాన్ని అందిస్తుందని భావిస్తు న్నారు. అంతరిక్ష ప్రయోగాల ప్రయోజనాలను ప్రపంచం ఇప్పటికే చూస్తోంది. ఇంటర్నేషనల్ స్పేస్ స్టేషన్‌లో వాటర్ రీసైక్లింగ్‌తో శుభ్రమైన తాగునీటిని పొందడం, స్టార్‌లింక్ అందించిన గ్లోబల్ ఇంటర్నెట్ యాక్సెస్, సౌర విద్యుత్ ఉత్పత్తి, ఆరోగ్య సాంకేతికతలలో పురోగతి ప్రయోజనాలు నేరుగా చూస్తోంది. శాటిలైట్ ఇమేజింగ్, పొజిషనింగ్, నావిగేషన్ గ్లోబల్ డేటా కోసం పెరుగుతున్న డిమాం డ్‌తో ప్రపంచం ఇప్పటికే అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ వృద్ధి దశలో ఉందని నివేదికలు సూచిస్తున్నాయి. 2013 నుంచి ప్రైవేట్ ఈక్విటీ ద్వారా 1,791 కంపెనీలకు 272 బిలియన్ల డాలర్లు ఎలా సమీకరించారో డెలాయిట్ నివేదిక ప్రముఖంగా ప్రచురించింది. వార్షిక నివేదికలో స్పేస్ ఫౌండేషన్ 2023 రెండవ త్రైమాసికంలో ప్రపంచ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే 546 బిలియన్ల డాలర్లకు చేరుకుందని పేర్కొంది. గత పదేళ్లతో పోలిస్తే 91 శాతం పెరిగింది. భారతదేశ అంతరిక్ష ఆర్థిక వ్యవస్థ 2025 నాటికి 13 బిలియన్ డాలర్లకు చేరుకుంటుందని అంచనా. ఆస్ట్రేలియన్ సివిల్ స్పేస్ స్ట్రాటజీ 2019–2028 ప్రకారం12 బిలియన్ ఆస్ట్రేలియన్ డాలర్‌కు పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది. అలాగే 2030 నాటికి అదనంగా 20,000 ఉద్యోగాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుంది. 50 ఏళ్ల క్రితం అపోలో ద్వారా మానవులను చంద్రునిపైకి తీసుకెళ్లినప్పుడు ఔయాం విజయవంతంగా భారీ మొత్తంలో డబ్బును ఆర్జించిన విషయం చాలా మంది మరచిపోయారు. బిలియన్ల సంవత్సరాల ఉల్కల పేలుళ్ల కారణంగా చంద్రుని ఉపరితలం చాలా మృదువుగా ఉందని, దుమ్ము ధూళిగాతో నిండిపోయిందని, అంతరిక్ష నౌక ఉపరితలంలోకి ఊబిలో మునిగిపోతాయని చాలా మంది భావించారు. అయితే అదృష్టవశాత్తూ అది నిజం కాదని ప్రయోగాల ద్వారా నిరూపించారు. 21వ శతాబ్దంలో సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్నా అంతరిక్షయానం ఇబ్బందులు అలాగే ఉన్నాయి. మీ సిస్టమ్ స్థిరమైన కమ్యూనికేషన్‌లను నిర్వహించగలదా? అనేక రకాల తీవ్రమైన పరిస్థితులలో స్వయంప్రతిపత్తితో పనిచేయగలదా? అనే ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. కానీ చంద్రయాన్–1తో చంద్రుడిని చేరుకోవడానికి భారతదేశం చేసిన మొదటి ప్రయత్నం దాదాపు అన్ని మిషన్ లక్ష్యాలు, శాస్త్రీయ లక్ష్యాలలో విజయవంతమైంది. దీని ద్వారానే చంద్రుని ఉపరితలంపై నీటి సాక్ష్యాలను గుర్తించడం కూడా జరిగింది. కానీ 312 రోజుల తర్వాత అంతరిక్ష నౌక ఇస్రోతో సంబంధాన్ని కోల్పోయింది. అయినప్పటికీ, నేషనల్ స్పేస్ సొసైటీ, అమెరికన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఏరోనాటిక్స్ అండ్ ఆస్ట్రోనాటిక్స్ నుంచి అవార్డులు పొందిన చంద్రయాన్–1ని చాలా మంది అసాధారణ విజయంగా పరిగణిస్తారు. అయినా పట్టు వదలని భారత్ 6 సెప్టెంబర్ 2019న, చంద్రయాన్–2 ప్రయోగించింది. ప్రజ్ఞాన్ రోవర్‌తో కలిసి విక్రమ్ ల్యాండర్‌తో చంద్రుడిని చేరుకోవడానికి ప్రయత్నించింది. చంద్రుని ఉపరితలం నుంచి 2.1కిమీ ఎత్తు నుంచి ల్యాండర్ కూలిపోయింది. 11 ఏప్రిల్ 2019న ఇజ్రాయెలీ బెరెషీట్ ల్యాండర్ ఉత్తర భాగంలో మృదువైన ల్యాండింగ్‌కు ప్రయత్నించింది. అయితే బ్రేకింగ్ ప్రక్రియలో ఒక ఇనర్షియల్ మెజర్‌మెంట్ యూనిట్ గైరోస్కోప్ విఫలమైంది. ఫలితంగా ఉపరితలం నుంచి 2.1 కిలో మీటర్ల ఎత్తులో కమ్యూనికేషన్ తెగిపోయింది. ఇది విజయవంతమై ఉంటే, బెరెషీట్ మొదటి విజయవంతమైన ప్రైవేట్–నిధుల మిషన్, చంద్రునిపై ఇజ్రాయెల్ మొదటి మిషన్ అయ్యేది. 25 ఏప్రిల్ 2023న, ప్రైవేట్‌గా నిధులు సమకూర్చిన ఐస్పేస్ యునైటెడ్ జపనీస్ కంపెనీ అరబ్ ఎమిరేట్స్‌కు చెందిన రషీద్ రోవర్‌ను సొంత హకుటో ఆర్ ల్యాండర్ ద్వారా సాఫ్ట్ ల్యాండింగ్ చేయడానికి ప్రయత్నించింది. చివరి నిమిషంలో ల్యాండింగ్ జోన్ మార్చడంతో అంతరిక్ష నౌక చంద్ర ఉపరితలానికి 5 కి.మీ నుంచి పడిపోయి క్రాస్ ల్యాండింగ్ అయ్యింది.

# ఇక ప్రాంతీయ భాష మస్ట్

(మొదటిపేజీ తరువాయి)

రూపొందించింది. ఈ మేరకు బుధవారం విద్యా శాఖ ప్రకటన చేసింది. ఎన్‌ఈపీకి తగినట్లుగా 2024 అకడమిక్ సంవత్సరం కోసం కొత్త పాఠ్యపుస్తకాలను రూపొందిస్తామని పేర్కొంది. అలాగే 11, 12 తరగతుల విద్యార్థులు రెండు లాంగ్వేజ్ సబ్జెక్ట్స్‌ను చదవాలని, అందులో ఒకటి కచ్చితంగా భారతీయ భాష అయ్యి ఉండాలని వెల్లడించింది. విద్యార్థులకు బోర్డు పరీక్షలు సంవత్సరానికి రెండు సార్లు నిర్వహించాలని, అందులో బెస్ట్ స్కోర్‌ను వారు తీసుకోవడానికి అనుమతి ఉంటుందని కేంద్ర విద్యా శాఖ వెల్లడించింది. ప్రస్తుతం ఉన్న దానికంటే బోర్డు పరీక్షలను మరింత సులభతరం చేసేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. విద్యార్థులపై ఒత్తిడి తగ్గడమే కాకుండా వారు స్కోరు పెంచుకునే అవకాశం ఉంటుందని అభిప్రాయ పడింది. పాఠాలు బట్టీ పట్టడం, నెలల తరబడి కోచింగ్‌ల అవసరం లేకుండా విద్యార్థుల అవగాహన సామర్థ్యం అంచనా వేసేలా పరీక్షలు నిర్వహిస్తామని పేర్కొంది. పాఠశాల బోర్డులు నిర్ణీత సమయంలో ఆన్ డిమాండ్ పరీక్షలను అందించేందుకు తగిన సామర్థ్యాలను అభివృద్ధి చేసుకోవాలని న్యూ కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్‌లో వెల్లడించారు. అలాగే బోర్డు ఎగ్జామ్ టెస్ట్ డెవలపర్స్, ఎవాల్యుయేటర్స్ కూడా యూనివర్సిటీలు సర్టిఫై చేసిన కోర్సులను పూర్తి చేయాలని తెలిపారు. కొత్త కరిక్యులమ్ ఫ్రేమ్ వర్క్ ప్రకారం.. విద్యార్థులు తమ ప్రతిభను కనబరిచేందుకు అవకాశం ఉండేలా తగినంత సమయం ఉంటుందని, సంవత్సరానికి కనీసం రెండు సార్లు బోర్డు పరీక్షలు నిర్వహించడం వల్ల వారికి మంచి అవకాశం దొరుకుతుందని విద్యాశాఖ పేర్కొంది. రెండు సార్లు నిర్వహించడం వల్ల విద్యార్థులు తాము సిద్ధంగా ఉన్నామని భావించినప్పుడు పరీక్షలకు హాజరు కావొచ్చని, రెండింటిలో ఉత్తమ స్కోర్‌ను తీసుకోవడానికి అనుమతి ఉంటుందని చెప్పారు. నూతన ఫ్రేమ్ వర్క్ ప్రకారం.. 11, 12 తరగతుల విద్యార్థులు ఎంచుకునే సబ్జెక్ట్‌లలో సైన్స్, కళలు, కామర్స్ వంటి వాటికి మాత్రమే పరిమితం కావని వెల్లడించారు. ఈ నిబంధ నలు వచ్చే ఏడాది నంచి అమలయ్యే అవకాశం ఉంది.

## మైనంపల్లిపై వేటుకు... మీన మేషాలు..?

(మొదటిపేజీ తరువాయి)

క్షణమైనా సస్పెండ్ అనే లీకులు వస్తున్నాయి. ప్రత్యామ్నాయ అభ్యర్థిపై కసరత్తు చేస్తున్నారని చెబుతు న్నారు. కానీ ఆయన సైలెంట్ గా ఉంటే అంతా సర్దుకుపోతుందని బీఆర్ఎస్‌లోని ఓ వర్గం గట్టి నమ్మకంతో ఉంది. బీఆర్ఎస్ సోషల్ మీడియా టీం కూడా మైనంపల్లికి వ్యతిరేకంగా పోస్టులు ఆపేసింది. గత ఏడాది డిసెంబర్‌లో మైనంపల్లి హన్మంతరావు మల్కాజిగిరి జిల్లాకు చెందిన ఎమ్మెల్యేలందర్నీ తన నివాసానికి పిలిచారు. మల్లారెడ్డి కార ణంగా పార్టీకి తీవ్ర నష్టం జరుగుతోందని ఆరోపణలు చేశారు. ఈ అంశం బీఆర్ఎస్ లో హాట్ టాపిక్ అయింది. కానీ తర్వాత చల్లారిపోయింది. అప్పట్లో మల్లారెడ్డిని టార్గెట్ చేసిన మైనంపల్లి హన్మంతరావు ఇప్పుడు పార్టీలో మరో కీలక అయిన హరీష్ రావును లక్ష్యంగా ఎంచుకున్నారు. హరీష్ రావుపై చాలా తీవ్రమైన ఆరోపణలు చేశారు. సిద్దిపేటలోనే ఓడిస్తానని సవాల్ చేశారు. మైనంపల్లి సవా ళ్లను చూస్తే... హరీష్ రావును పూర్తి స్థాయిలో టార్గెట్ చేశారని అర్థం చేసుకోవచ్చు. మైనంపల్లికి, హరీష్ రావుకు పాత గొడవలు ఉన్నాయా అంటే... లేవనే సమాదానం వస్తుంది. మరి ఎందుకు టార్గెట్ చేశారు ?మైనంపల్లి మెదక్ జిల్లాకు చెందిన వారు. 2009లో మహాకూటమిలో భాగంగా టీఆర్ఎస్ పొత్తులో మెదక్ సీటు టీడీపీకి వచ్చింది. టీడీపీ నుంచి మైనంపల్లి పోటీ చేసి విజయం సాధించారు. ఆయన హైదరాబాద్ సిటీకి మారాలనుకుని.. మెదక్ ఎమ్మెల్యేగా ఉంటూ... మల్కాజిగిరిలో టీడీపీ తరపున పని చేసుకున్నారు. కానీ 2014కి వచ్చే సరికి.. బీజేపీతో పొత్తుల్లో ఆయనకు చాన్స్ దొరకలేదు. దాంతో కాంగ్రెస్‌లో చేరారు. అక్కడా టిక్కెట్ దొరకకపోవడంతో వెంటనే బీఆర్ఎస్ లో చేరి ఎంపీగా పోటీ చేశారు. మల్లారెడ్డి చేతిలో చాలా స్వల్ప తేడాతోనే ఓడిపోయారు కానీ.. కేసీఆర్ మంచి ప్రాధాన్యం ఇచ్చారు. తర్వాత మల్కాజిగిరి టిక్కెట్ ఇచ్చారు. అయితే తాను గతంలో ప్రాతినిధ్యం వహించిన మెదక్ ను తన కుమారుడికి వారసత్వంగా ఇవ్వాలని.. గత మూడు,నాలుగేళ్లుగా ప్రయత్నిస్తున్నారు. మెదక్ నియో జకవర్గం నుంచి బీఆర్ఎస్ తరపున పద్మా దేవందర్ రెడ్డి వరుసగా రెండు సార్లు గెలిచారు. ఆమె ఉన్నప్పటికీ.. మైనంపల్లి రోహిత్ తో ... హన్మంతరావు అక్కడ పాగా వేయించే ప్రయత్నం చేశారు. విస్తృతంగా సేవా కార్యాక్ర మాలు చేపట్టారు. సొంత వర్గాన్ని పెంచుకునేందుకు ప్రయ త్నించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ టిక్కెట్ దక్కుతుందన్న ఆయ నకు నిరాశ ఎదురయింది. హరీష్ రావుపై మైనంపల్లి చేసిన వ్యాఖ్యలు తీవ్రమైనవే. కానీ ఆయన ఆ వ్యాఖ్యలు చేసిన తరవాత కూడా కేసీఆర్ టిక్కెట్ ప్రకటించారు. ఆయన వెళ్తానంటే తాము అడ్డుకోబోమన్నారు. అయితే పార్టీలో కీలక నేత అయిన హరీష్ రావుపై ఆరోపణలు చేస్తే హైకమాండ్ నుంచి ఖండన రాకపోతే .. అది హరీష్ రావుకు అవమానమని అనుకున్నారేమో కానీ.. అలాంటి ఆరోపణలను తీవ్రంగా ఖండిస్తున్నామని హరీష్ రావుకు అండగా ఉంటామని కేటీఆర్ ట్వీట్ చేశారు. తర్వాత కవిత కూడా స్పందించారు. హరీష్ పై మైనంపల్లి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. బీఆర్ఎస్ వర్గాల నుంచి వస్తున్న సమాచారం మేరకు మైనంపల్లి తన కుమారుడికి టిక్కెట్ విషయంలో తగ్గే అవకాశం లేదని.. ఆయన పార్టీ మారిపోవడం ఖాయమని చెబుతున్నారు. కానీ ఆయన లాంటి నేతలు వదులుకోవడం ఇష్టం లేని కేసీఆర్.. దారికి తెచ్చుకునేందుకు ప్రయత్నిస్తున్నారని అంటున్నారు.

